దోమల నివారణకు మాసివ్ ఫాగింగ్

అడ్డగుట్టలో మాసివ్ ఫాగింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, మే 27: రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యగా అడ్డగుట్ట డివిజన్ పరిధిలో మాసివ్ ఫాగింగ్ ఆపరేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు స్థానిక కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్న లక్ష్మి అన్నారు. మంగళవారం ఎంట మాలజీ విభాగం అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె కార్యక్ర మాన్ని లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ కమిష నర్ ఆదేశాలతో సర్కిల్ పరిధిలోని ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది స్పెషల్ డ్రైవ్‌గా అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలి పారు. దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని, ఇండ్ల చుట్టూ నీరు నిల్వకుండా జాగ్ర త్తలను పాటించాలని ఈ సంద ర్భంగా కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, ఎంటమాలజీ ఏఈ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

యూట్యూబర్‌పై చర్యలు తీసుకోవాలి

మెహిదీపట్నం, మే 27 : యూట్యూబ్‌లో మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌లు నగర జాయింట్ కమిషనర్ విక్రమ్ సింగ్‌మాన్‌కు ఫిర్యాదు చేశారు.

లీజు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఆద్య కళ, ఆది ధ్వని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చిన ఓయూ భూమిని వెనక్కి తీసుకోవాలి

ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన తెలుపుతున్న నాయకులు

సికింద్రాబాద్, మే 27: ఆద్య కళ, ఆది ధ్వని స్వచ్ఛంద సంస్థలకు కేటాయించిన ఉస్మానియా యూనివర్సిటీ భూము లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవ రణలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి, ఓయూ ఓఎస్డీ ప్రొఫెసర్ జితేంద్ర నాయ క్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లెఫ్ట్ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఓయూ పరిధిలోని ఆర్ట్స్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న పి1, పి2, పి3లోని 200 కోట్లకు పైగా విలువైన ప్రొఫెసర్స్ క్వార్టర్స్ స్థలాన్ని ఆద్య కళ, ఆది ధ్వని సంస్థలకు అప్పనంగా 30 ఏండ్ల లీజుకు ఇవ్వడాన్ని విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఒక వైపు ఓయూ భూములు కబ్జాలతో అన్యాక్రాంతమవుతుంటే, వాటికి రక్షణ కల్పించకుండా మిగతా భూములను లీజుకు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఓయూ భూముల పరిరక్షణ కోసం జస్టిస్ చిన్నపరెడ్డి కమిషన్ సూచిం చిన నిబంధనలు పాటించాలని ఓయూ అధికారులకు సూచిం చారు. ఎటువంటి ప్రైవేటు వ్యక్తులకు గాని ఇతర సంస్థలకు గాను ఇవ్వకూడదని ప్రైవేటు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు ఓయూ భూముల్లో నిర్మాణాలు, మరమ్మతులు చేయకూడదని కమిషన్ సిఫార్సు చేసిందని వారు తెలిపారు. గత వీసీ రవీం దర్, గత ఇన్‌చార్జి వీసీ దాన కిషోర్, ప్రస్తుత వీసీ కుమార్ మొలుగారం ముగ్గురు ఒక్కొక్కరు ఒక్కొక్క క్వార్టర్స్‌ను లీజుకు ఇచ్చారని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేక పోతే లెఫ్ట్ విద్యార్థి సంఘాలుగా పోరాడుతామని హెచ్చరిం చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్య క్షుడు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య, ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్య క్షుడు కలకోటి ఉదయ్‌కుమార్, కార్యదర్శి దండు అజయ్‌కు మార్, పీడీఎస్‌యూ ఓయూ ఇన్‌చార్జి సోనబోయిన రాకేష్, విద్యార్థి నాయకులు అశ్వన్, హరీష్, కృష్ణ, మధు, సాయిప్ర సాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, బోర్డు మాజీ సభ్యులు

బొల్లారం, మే 27: కంటోన్మెంట్ నియో జకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి గులాబీ శ్రేణులు కృషి చేయాలని కంటో న్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం న్యూ బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో పార్టీ బలో పేతానికి కృషి చేయాలని నాయకులకు, కార్య కర్తలకు ఆయన సూచించారు. రాజీవ్ యువ వికాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్లకు దరఖా స్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తిం చి పథకాలు అందజేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు అనితప్రభాకర్, నలినికిరణ్, పాండుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభం

సీతారాం నగర్‌లో పైప్‌లైన్ పనులను అధికారులతో కలిసి ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, మే 27: మేడిబావిలోని దేడ్‌లాక్ బిల్డింగ్ వద్ద వాటర్ వర్క్స్ పైపులైన్ పనులను జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ హేమ ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు రూ.6 లక్షలతో వ్యయంతో పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. దేడ్‌లాక్ బిల్డింగ్ పరిసర ప్రాంతాల్లో పాతబడిన నీటి పైపుల వల్ల కలు షిత నీరు రావడం, నీటి లీకేజీ, తక్కువ ఒత్తి డితో సరఫరా వంటి సమస్యలు తలెత్తుతు న్నాయని పేర్కొన్నారు. దీంతో కొత్తగా పైపు లైన్ ఏర్పాటు చేస్తున్నామని, నూతన లైన్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, నాయకులు శైలెందర్, కృష్ణ ముది రాజ్, సాగర్, మహేష్, పరశురామ్, అనిత, జ్యోతి, లక్ష్మి, సుజాత, అరుణ, లలిత, ప్రవ ళిక, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

నగదు బ్యాగు అప్పగింత

బొల్లారం, మే 27: పెండ్లి బట్టలు కొనడా నికి వచ్చి ఆటోలో నగదు బ్యాగు మర్చిపో యిన సంఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్‌కు చెందిన మహేందర్ తన అన్నా, చెల్లితో కలిసి చార్మినార్ మదినా వద్దకు ఈ నెల 26న సాయంత్రం వచ్చారు. అక్కడ బట్టలు కొను గోలు చేసిన అనంతరం టీఎస్ యూఏ 1964 నంబర్ ఆటోలో తిరుమలగిరిలోని వరుడు షాపింగ్ మాల్‌కు వచ్చారు. వెంట తెచ్చుకున్న హ్యాండ్ బ్యాగ్‌ను ఆటోలోనే మర చిపోయారు. అయితే బాధితులు సోమ వారం సాయంత్రం తిరుమలగిరి పోలీసు లకు ఆటోలో తమ బ్యాగు మర్చిపోయామని ఫిర్యాదు చేశారు. ఆ బ్యాగ్‌లో రూ.2లక్షల 80 వేలు ఉన్నట్లు తెలిపారు. ఫిర్యాదు స్వీక రించిన సీఐ నాగరాజు, ఎస్సై ప్రశాంత్ నేతృ త్వంలో క్రైమ్ సిబ్బందితో కలిసి చార్మినార్ మదీనా నుంచి తిరుమలగిరి చౌరస్తా వరకు సుమారు 60 సీసీ కెమెరా పుటేజ్‌లను పరిశీ లించారు. చివరికి ఆటోను గుర్తించి డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. దీంతో పోలీ సుల సమక్షంలో ఆటో డ్రైవర్ డబ్బులతో కూడిన హ్యాండ్ బ్యాగ్‌ను బాధితులకు అప్ప గించాడు.

నగదు బ్యాగును బాధితులకు అప్పగిస్తున్న సీఐ నాగరాజు, ఎస్సై ప్రశాంత్, సిబ్బంది

ఫీజు నియంత్రణపై చర్యలు తీసుకోవాలి

అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న వేదిక నాయకులు

అడ్డగుట్ట: రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాల లలో ఫీజుల నియంత్రణకై చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మికి బాలల హక్కుల పరిర క్షణ వేదిక ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమ ర్పించడం జరిగింది. ప్రవేట్ పాఠశాలలను సందర్శించి ఫీజుల దోపిడిని అరికట్టి పేద, మధ్యతరగతి పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో వేదిక నాయకులు లక్ష్మినారాయణ, జముున, మమత, తల్లుల సంఘం భాగ్య, ఫౌండేషన్ ఆర్గనైజర్స్ ఎ.సువర్ణ, లావణ్య, యూత్ కమిటీ సభ్యులు మైత్రి, ఐశ్వర్య, సంతోష్, ప్రకాష్ పాల్గొన్నారు.

శ్రీపాదార్చన నాట్య రూపకం

రవీంద్రభారతి: తెలంగాణ ప్రభుత్వ భాషా, సంస్కృతి శాఖ సౌజన్యంతో నృత్య దర్పణ, దర్పణ ఎక్స్‌ప్రెషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీపాదార్చన నాట్య రూపక ప్రదర్శన రవీంద్రభా రతిలో ప్రదర్శించి పండితుడు అర్ధనారీశ్వరం వెంకట్‌కు నివాళులర్పించారు. అలివెలుమం గమ్మ పాత్రలో చర్మిల వెంకట్ ఆకట్టుకోగా, అన్నమయ్య పాత్రలో ఋత్విక్ వెంకట్ తన ఆధ్యా త్మిక భావాన్ని చక్కగా ప్రదర్శించారు. నారదుని పాత్రలో రూపేష్ దువ్వి తన హాస్యరసంతో నాట్యానికి ఉత్సాహం నింపారు. ముఖ్యఅతిథులు ఆచార్య టి.గౌరీశంకర్ హాజరయ్యారు.

కోర్టు ఆదేశాలతో ప్రభుత్వ స్థలం స్వాధీనం

ప్రభుత్వ స్థలంలో సూచిక బోర్డును ఏర్పాటు చేసిన హైడ్రా, టౌన్ ప్లానింగ్ అధికారులు

అడ్డగుట్ట, మే 27: ఆక్రమణకు గురవు తున్న ప్రభుత్వ స్థలాన్ని కోర్టు ఆదేశాల మేర కు స్వాధీనం చేసుకొని అందులో సూచిక బోర్డు ఏర్పాటు చేసినట్లు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాల శ్రీనివాస్ తెలిపారు. అడ్డగుట్ట డివిజన్ నార్త్ లాలాగూ డలోని ఇంద్రానగర్‌లో ప్రభుత్వానికి చెందిన 840 గజాల స్థలం విషయమై కోర్టులో ఓఎస్ నం.783/1990 కేసు ఉంది. ఈ మేరకు కోర్టు ఆదేశాలతో మంగళవారం జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్, హైడ్రా అధికారులు సదరు స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి చెందిన స్థలంగా సూచిక బోర్డు ఏర్పాటు చేశారు.

వంశీ రామరాజుకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం

వంశీ రామరాజుకు పురస్కారాన్ని అందజేస్తున్న రేలంగి నరసింహారావు

ముషీరాబాద్, మే 27: శోభా ఇంటర్నేష నల్ అకాడమీ నిర్వహణలో విఖ్యాత నటుడు ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజుకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం బిరుదు ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని వంశీ రామరాజుకు పురస్కారం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ జర్నలిస్ట్ ఎస్వీ రామారావు, డాక్టర్ తెన్నేటి సుధ, మధు జగన్నాథ్, శోభ తదిత రులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఓబీసీలు అభివృద్ధి చెందాలి

కాచిగూడ, మే 27: ఓబీసీలను రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకురావడానికి రా జకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బర్మత్ పుర లోని హైందవి కళాశాల ప్రాంగణంలో ఓబీసీ పొలిటికల్ అకాడమీ శిక్షణ తరగతులను మంగ ళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గడ్డం శ్రీనివాస్‌యాదవ్ హాజరై మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ఓబీసీలు రాజకీయంగా ఎదగడానికి ఈ శిక్షణ తరగతులు దోహదపడుతాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ప్రశాంత్ కిశోర్, ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు, సునీల్, అ మిత్ పాండేలతో ప్రతి ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓబీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, వారు మంచి నాయకుడిగా ఎదగ డానికి ఈ శిక్షణా తరగతులు దో హదపడతాయని వెల్లడించారు. అదేవిధంగా 21 మందితో అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణలోని 33 జి ల్లాలలో త్వరలో పర్య టించి శిక్షణ తరగతులలో భాగస్వాములు చేస్తామని పేర్కొన్నారు. అందుకు తెలంగాణ వ్యాప్తంగా ఓబీసీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 80961 12432లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేకల రాములు యాదవ్, రామచందర్‌యాదవ్, సాయన్న ముదిరాజ్, మహేశ్‌గౌడ్, సత్యనారాయణ, కుమార్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్‌తో పాటు అన్ని జిల్లాల ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

ఈశ్రమ్ నమోదుకు మంచి స్పందన

డీసీఎల్ బి.జాసన్

చిక్కడపల్లి, మే 27: గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ ఈశ్రమ్ నమోదు కోసం నిర్వహి స్తున్న ప్రత్యేక డ్రైవ్‌కు మంచి స్పందన వచ్చిం దని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) బి.జాసన్ తెలిపారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్ లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాల యంలో ఆయన మాట్లాడారు. ఈ పథ కంలో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.2లక్షల వరకు ప్రభుత్వం అందజేస్తుం దని తెలిపారు. అంగవైకల్యాలు గురువైతే రూ.లక్ష బీమా వర్తిస్తుందని తెలిపారు. అదే విధంగా కొన్ని పథకాలకు అర్హులు అవుతా రని తెలిపారు. ఈ నెల 31 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. సహాయ కార్మిక శాఖ అధికారులు హైదరా బాద్ నగరంలో గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్ల పేర్లను నమోదు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పెద్ద మాల్స్, హాస్పిటల్స్, జొమాటో, స్విగ్గి, ఓలా కార్మికులుండే ప్రాంతంలో అధికారులు వారిని ఈశ్రమ్ పథకంలో సభ్యులుగా నమోదు చేస్తున్నా రని తెలిపారు. ప్లాట్ ఫామ్ కార్మికులందరూ ఈ పథకంలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, పాస్ బుక్ తెచ్చుకొని అధికారుల వద్ద నమోదు చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎల్ శ్రీనివాస్‌గౌడ్, హైదరాబాద్ నగర ఏఎల్ఓ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

చిక్కడపల్లి, మే 27: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్య సంస్థల కరస్పాండెంట్ సరోజా వివేక్ తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ డిగ్రీ కాలేజీకి న్యాక్ ఆటనామస్ గుర్తింపు రావడంతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాక్ అటానమస్ గుర్తింపు రావడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. విద్యాసంస్థల చైర్మన్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పేదలకు నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించాలనే సంకల్పంతో మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి విద్యాసంస్థలను స్థాపించారన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కార్యదర్శి వినోద్, ఎంపీ గడ్డం వంశీ, సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి రమణకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మట్ట, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

30న చలో బోరిగాం విజయవంతం చేద్దాం

ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, విద్యార్థి నాయకులు

సికింద్రాబాద్ మే 27: నిర్మల్ జిల్లా ముధోల్ మండలం బోరిగాం గ్రామంలో దళి తులపై దాడులు చేసి, బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఉస్మానియా యూని వర్సిటీ అధ్యక్షుడు నామ సైదులు డిమాండ్ చేశారు. దాడిని ఖండిస్తూ ఈ నెల 30న చలో బోరిగం కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా అంసాతోపాటు వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో బోరి గాం పోస్టర్‌ను విష్కరించారు. నామ సైదులు మాట్లాడుతూ బోరిగాంలో ఈ నెల 12న బుద్ధిడి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని బుద్ధ జయంతి పూజలు స్థానికులు చేసుకున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కొందరు మను వాద దుండగులు బుద్ధుడి విగ్రహాన్ని ధ్వం సం చేయడమే కాకుండా దళితులపై దాడు లకు తెగబడ్డారని మండిపడ్డారు. అయినా నిందితులపై ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే కానీ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కాంక్షించిన బుద్ధుడి విగ్ర హాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యగా సైదులు అభివర్ణించారు. ఇటువంటి ఘట నలు సమాజానికి శ్రేయస్కరం కాదని హితవు పలికారు. ఈనెల 30న తలపెట్టిన చలో బోరిగాంకు వందలాందిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాసంపల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోట శ్రీనివాస్ గౌడ్, పీడీఎస్‌యూ నాయకులు సుమంత్, రుక్మత్ పాషా, బుద్ధిస్ట్ స్టూడెంట్ అసోసియే షన్ అధ్యక్షుడు మధాన్యూర్ రాహుల్, ఏఐస్ ఎఫ్ నాయకులు ఉదయ్, హరీష్, అఖిల్, ముత్యం, అరుణ్, అనిల్, శివ, శ్రీకాంత్, తది తరులు పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ నియామకం

మారేడ్‌పల్లి, మే 27: సికింద్రాబాద్ గణపతి ఆలయ నూతన కమిటీ నియామకం జరిగింది. ఈ మేరకు దేవా దాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యులుగా ప్రభాకర్ (అ ర్వింద్), పిల్లి మాణిక్య ప్రభు, వేణుగో పాలచారి, భిక్షపతి, మల్లేష్, సాయికు మార్, అనిల్‌కుమార్, నరేందర్‌యా దవ్, అంజనేయులు, వంగాల నరేష్, నాగమణి, బానపురం నరేందర్, వందన, సంతోష్ ఉన్నారు. ఈ సంద ర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిటీ సభ్యు లకు హామీ ఇచ్చారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, మే 27: రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిందరాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరి ధిలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ స్టేషన్‌లో 10వ నంబర్ ప్లాట్ ఫారంలో మంగళవారం ఉదయం 4:40 గంట లకు రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి (29) ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చూరీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అస్సాంకు చెందిన వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. మృతుడి ఒంటిపై బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, పింక్ కలర్ టీషర్టు ధరించి ఉన్నట్లు వెల్లడిం చారు. మృతుడి సంబంధికులు ఏవరైనా ఉంటే సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేష న్‌లో సంప్రదించాలని కోరారు.

అన్నదాన కార్యక్రమాలు..

బొల్లారం, మే 27: లాల్‌బజార్‌లోని మహంకాళి ఆలయంలో మంగళవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యశ్వంత్ కుమార్, రుక్మ య్య, సురేష్, చిన్నన్న, రాగిణి, లావణ్య వేణు గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్: రాంనగర్ వాసవి సేవాస మితి ఆధ్వర్యంలో మంగళవారం అమా వాస్య సందర్భంగా అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు వాడకట్టు రాజు, కార్యదర్శి చల్లా శివకుమార్, గంజి శ్రీనివాస్, కన్వీనర్ రాజశేఖర్‌గుప్తా, సలహా దారు బుక్క రమేష్, సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో రోగులు, సిబ్బంది కోసం తాగునీటి ఆవస రాన్ని తీర్చేందుకు ఆర్ఓప్లాంట్‌ను ప్రారంభించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాకే శ్‌సహాయ్ అన్నారు. దివిస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ఆసుపత్రి లోని ఎనిమిది ప్రాంతాల్లో ఆర్ఓప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ రోగులకు, ఆసుపత్రి సిబ్బం దికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు ముందుకు వచ్చిన దివిస్ ల్యాబోరేట రీస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపా రు. ఆసుపత్రులలోని ఓటీ కాంప్లెక్స్, మార్చురీ, ఎన్‌పీఆర్ బ్లాక్, నర్సింగ్ స్కూల్ సమీపంలోని జనరల్ పేషెంట్స్ వెయిటింగ్ ఏరియా, టి. బి. క్లినిక్ జెన్ పబ్లిక్ ఏరియా, ఓపీ బిల్డింగ్ రెండవ ఫ్లోర్ మరియు కూలీకూతబ్‌షాహిర బిల్డింగ్ వద్ద ఆర్ఓప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసు పత్రి ఆర్ఎంవోలు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. **జియాగూడ, మే 27 :**

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ శ్రీ కేశావత్ దేవేందర్ తండ్రి కి.శివరాం, వయస్సు సుమారు 40 సంవత్సరాలు, వృత్తి: గవర్నమెంట్ టీచర్, నివాసం: ఫ్లాట్ నెం.809, సాంచాయి టవర్స్, న్యూ నాగారంగూడ, హైదరాబాద్-029 వారు దిగువ బహిరంగ ప్రకటన జారీచేస్తున్నారు:

నా క్లయింట్ న్యూ నాగారంగూడ, హైదరాబాద్-029 వద్ద గల మున్సిపల్ డోర్ నెం. 3-6-694/1, 42 చ.గజాలు అవిభాజ్య వాటా, సీనియర్ 740 చ.అ., సాంచాయి టవర్స్, ఫ్లాట్ నెం. 203ను రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 814/1998, తేదీ: 06.04.1998 ద్వారా షెడ్యూల్ ఆస్తికి అసలు యజమాని మరియు స్వాధీనదారు అయిన శ్రీ మేదం అయిలయ్య బాబు తండ్రి స్వర్గీయ మేదం పాండు, నివాసం: ఫ్లాట్ నెం. 303, ది లెజెండ్ అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం. 15, హిమాయత్‌నగర్, హైదరాబాద్-029 వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తూ ఇచ్చుటం కుదుర్చుకున్నారు మరియు అమ్మకం ప్రతిపాదనలో భాగంగా కొంత మొత్తాన్ని బయానాగా చెల్లించారు.

పైన తెలిపిన విక్రయదారుతో ఏవిధమైన లావాదేవీ కుదుర్చుకోరాదని లేదా దీనికి సంబంధించి ఏదేని పార్టీతో ఏవిధమైన లావాదేవీ కుదుర్చుకోరాదని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు అవి చెల్లుబాటు పరిగణించబడును. ఎవరికైనా సదరు ఆస్తిపై ఏదేని ప్రయోజనం, క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు వలిగి ఉన్నచో వారు ఈ బహిరంగ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోగా దిగువ సంతకందారుని డాక్యుమెంట్లతో సంప్రదించవచ్చును. లేనిచో, ఆ తరువాత ఏ విధమైన ప్రయోజనం, క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు అనుమతించబడవు మరియు నా క్లయింట్ మొత్తం అమ్మకం ప్రతిపాదనలో వెల్లిం చిన పేరున సదరు ఆస్తిని రిజిస్టర్ చేసుకొనుటకు ముందుకు సాగుతారు.

**వై.వేణుగోపాల్, అడ